కేటీఆర్‌కు శుభాకంక్షాలు

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కుర్వ విజయ్‌కుమార్‌బుధవారం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. —గద్వాల, జనవరి 01

విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

అయిజలో పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

అయిజ, జనవరి 1 : ప్రభుత్వ పాఠశాలల విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. బుధవారం అయిజ పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో పీఆర్‌టీయూ టీఎస్ 2025 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మెళకువలతో కూడిన బోధన చేసి ఉత్తీర్ణత శాతం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అలంపూర్ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పని తీరును మెరుగుపర్చుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల దేన్నారు. కొత్త ఏడాదిలో ఉపాధ్యాయులు, విద్యార్థులకు మంచి జరుగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, నాయకులకు ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు ఎమ్మెల్యే అయిజలోని అయ్యప్పస్వామి ఆలయంలో నిర్వహించిన మహాపడి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తిమ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఏబేలు, రాష్ట్ర కార్యదర్శులు తిమ్మప్ప, వెంకట స్వామి, సర్వేశ్వరాచారి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు రవి, జిల్లా కార్యదర్శి నాగరాజు, మండల ప్రధానకార్యదర్శి బాలకృష్ణ, ఉపాధ్యాయులు రాజేశ్‌ఖన్నా, చాణిక్య, నల్లన్న, బస్సన్న, సత్యనారాయణ, లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ నాగమ్మ భౌతికకాయానికి నివాళి

పాడెను మోస్తున్న ఎమ్మెల్యే విజయుడు

అయిజ, జనవరి 1: అయిజ మున్సిపాలిటీలోని నాలుగో వార్డు కౌన్సిలర్ నాగమ్మ (70) అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆమె స్వగృహానికి చేరుకొని పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. గత ఐదేండ్లుగా నాగమ్మ నాలుగో వార్డు అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఆమె అకాల మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం పాడే మోసి అంత్యక్రియల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ దేవన్న, వైస్ చైర్మన్ మాల నర్సింహులు, బీఆర్ఎస్‌వీ జిల్లా నేత కుర్వ పల్లయ్య, బీఆర్ఎస్‌వీ టౌన్ అధ్యక్షుడు మాల వీరేశ్, మండల అధ్యక్షులు మత్తాలి, ఇన్‌చార్జి వావిలాల రంగారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలను పాటించాలి

- పెబ్బేరు ఎంవీఐ వాసుదేవరావు

పెబ్బేరు, జనవరి 1 : వాహనాల డ్రైవర్లు రహదారి నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు చాలా వరకు తగ్గిపోతాయని పెబ్బేరు ఎంవీఐ వాసుదేవరావు అన్నారు. 2025 జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా బుధవారం ఆయన స్థానిక వాహనాల డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ప్రతి డ్రైవరు ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని ఆయన చెప్పారు. ఇటు ప్రయాణీకుల భద్రతతోపాటు అటు తమ భద్రతను కూడా పరిగణలోకి తీసుకొని ప్రమాదాలను అరికట్టాలని సూచించారు. నెల రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల సందర్భంగా నియమ నిబంధనలు తెలియజేస్తూ వాహనాల డ్రైవర్లను అప్రమత్తం చేయడం రవాణా శాఖ లక్ష్యమని ఆయన తెలిపారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, సీటు బెల్టు పెట్టుకొని వాహనం నడపాలని ఆయన చెప్పారు. సురక్షిత మైన ప్రదేశంలోనే రోడ్డును దాటేందుకు ప్రయత్నించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. ముఖ్యంగా వాహనం నడిపేటప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడరాదని, అతి వేగం అనర్థదాయకమని ఆయన అన్నారు.

పెబ్బేరులో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ వాసుదేవరావు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EDUCATION
★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337305

WANTED
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338992-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

కోటి ఆశలతో..

- కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం
- ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- ఉరకలేసే ఉత్సాహంతో యువత

అలంపూర్ : నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

ఆత్మకూరు, జనవరి 1 : కొత్త సంవత్సర వేడుకలను బుధవారం మండలవాసులు ఉత్సాహంగా జరుపుకొన్నారు. ఆశలు.. ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరం మొదటి రోజున మండల వ్యాప్తంగా ఉన్న టువంటి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణం తోపాటు పల్లెలు సందడిగా మారాయి. మహిళలు, యువతులు వీధుల్లో ముగ్గులు వేస్తూ నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. అర్ధరాత్రి సరిగ్గా 12 గంటలకు హ్యాపీ న్యూ ఇయర్ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేయడంతో పెద్ద ఎత్తున కాల్చిన బాణాసంచా, యువకుల హోరెత్తిన నృత్యాలృతో కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టారు. గాంధీచౌక్‌లో ఎస్సై నరేందర్ కేకును కట్ చేసి పోలీసు సిబ్బందికి పంచి పెట్టారు.

న్యూ ఇయర్‌కు స్వాగతం పలికిన యువత

అలంపూర్ చౌరస్తా, జనవరి 1 : నూతన సంవత్సరం 2025కు పురస్కరించుకొని ఉండవెల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో సంబురాలు అంబరాన్నం టాయి అర్ధరాత్రి 12గంటలకు అన్ని గ్రామాల్లో యువకులు, ప్రజలు కేకులు కట్ చేసుకుని సంబురాలు ఘనంగా జరుపుకొన్నారు. మండలంలోని ఉండవల్లి, చిన్న ఆముదాలపాడు, కంచుపాడు, తక్కశిల, శేరుపల్లి, మరమునగాల, భైరాపురం, బొంకూరు, మెన్నిపాడు, కలుగోట్ల, పుల్లూరు ఇతర గ్రామాల్లో ప్రజలు 2024 సంవత్సరానికి వీడ్కోలు చెప్పి 2025 సంవత్సరానికి స్వాగతం పలికారు. బుధవారం తెల్లవారుజామునే ప్రజలు స్నానాలు ఆచరించి, కొత్త బట్టలు ధరించి ఆల యాలకు వెళ్లి పూజలు నిర్వహించారు.

గోపాల్‌పేటలో..

గోపాల్‌పేట, జనవరి 1 : నూతన సంవత్సర వేడుకలను బుధవారం మండల ప్రజలు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకొన్నారు. ఉదయాన్నే ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. కేకులు కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టుకొని, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సంధ్య, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు బాలరాజు, మహిళా కమిటీ అధ్యక్షురాలు అనురాధ, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు తిరుపతియాదవ్ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

మల్దకల్‌లో..

మల్దకల్, జనవరి 1 : మండల కేంద్రం తోపాటు వివిధ గ్రామాల్లో బుధవారం న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని అర్ధరాత్రి నుంచే సంబురాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో విద్యార్థులు, యువకులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల శుభాకాంక్షలు

వడ్డేపల్లి, జనవరి 1 : శాంతినగర్ మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ నేత, మాజీ జెడ్పీటీసీ వడ్డేపల్లి శ్రీనివాసులు, ఆయన కుమారుడు కౌన్సిలర్ అజయ్‌కుమార్‌ను బీఆర్ఎస్ నేతలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిని సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలంపూర్ చౌరస్తా : న్యూ ఇయర్ వేడుకలు జరుపుకొంటున్న వాలీబాల్ క్రీడాకారులు

న్యూ ఇయర్ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ, కౌన్సిలర్‌ను సన్మానిస్తున్న నాయకులు

కేంద్ర నిధులను వినియోగించుకోవడ లేదు

- మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ
- ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం

గద్వాల టౌన్, జనవరి 1 : కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 60శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వ విని యోగించుకోవడం లేదని మBబూ బ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని స్మృతి వనం ముందు సమ్మె కొనసాగిస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులకు బుధవారం ఆమె సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీ తాగేలోపు రెగ్యులర్ చేస్తామని చెప్పిన సీఎం.. టీ తాగేది ఇంకా అయిపోలేదు.. ఎన్ని రోజులు టీ తాగుతావని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో జనవరి 1న కూడా ధర్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. ఉద్యోగులు రోడ్డెక్కి ఇరవై రోజులు దాటిని ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగులు న్యాయం చేయాలని కోరారు. అలాగే బహుజనరాజ్య సమితి, దళిత ఐక్య వేదికలు ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెకు మద్దతును తెలిపాయి. కార్యక్రమంలో నాయకులు కృష్ణవేణి, బండల పద్మావతి, పాండు, ఎస్ఎస్ఏ ఉద్యోగులు పాల్గొన్నారు.

23వ రోజు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

వనపర్తి టౌన్, జనవరి 1 : సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని చేపడు తున్న నిరవధిక సమ్మె బుధవారానికి 23వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు మాట్లాడుతూ ప్రపంచమంతా నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటుండగా మా బతుకులలో మాత్రం ఎలాంటి మార్పు లేదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాపై దయచూపి మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి మా జీవితాల్లో కూడా నూతన సంవత్సర వెలుగు నింపాలని కోరారు. ఈ సమ్మెకు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోకానా రెడ్డి పాల్గొని సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

వనపర్తి : సమ్మె చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

ప్రభుత్వ స్థలాలు కబ్జా నుంచి కాపాడాలి

- మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రమేయంతోనే వ్యవహారం
- కబ్జా స్థలాలపై ప్రభుత్వం దృష్టి సారించాలి
- ప్రజ సంఘాలు విజ్ఞప్తి

గద్వాల అర్బన్, జనవరి 1 : జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం సంబంధించిన స్థలాలను మాజీ మున్సిపల్ చైర్మన్ కబ్జా చేసి సమీపంలోని కొత్త బాయిని మూసి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వానికి బుధవారం విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారుల కోసం ఇండోర్ స్టేడియం ఉంది. ఈ స్టేడియం ప్రస్తుతం క్రీడలు, యోగా ఇతర వాటికి మంచి సదుపాయంగా ఉన్నది. గతంలో ఈ స్టేడియంను గద్వాల సంస్థానాదీసులు దానంగా ఇవ్వడంతో అప్పటి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఆటపాటల కోసం విని యోగిస్తూ పాఠశాల ఆధీనంలో ఉన్నట్లు పేర్కొన్నారు. అనంతరం రాష్ట్రంలో నూతన జిల్లాల ఏర్పాట్లతో జోగులాంబ గద్వాల జిల్లా ఏర్పడిన తర్వాత పాఠశాల అధీనంలో ఉన్న ఈ స్టేడి యాన్ని వేరు చేసి ఇండోర్ స్టేడియంగా మార్చడంతో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధీనంలోకి వెళ్లి పోయింది. స్పోర్ట్స్ అథారిటీ ఆధీనంలో క్రికెట్, కబడ్డీ, ఖోఖో, టెన్నీస్, వాలీబాల్, ఫుట్ బాల్, యోగా తదితర క్రీడలు చాలా జరుగు తున్నాయి. ఈ క్రమంలో జిల్లా కేంద్రానికి చెందిన మున్సిపల్ మాజీ చైర్మన్ ఇండోర్ స్టేడి యానికి సంబంధించిన ఓ స్థలంను కబ్జా చేసి ఓ ఫంక్షన్ హాల్ నిర్మించారు. అనంతరం ఫంక్షన్ హాల్ వంట గది నుంచి దుర్వాసన, కుళ్లిన వ్యర్థపదార్థాలు, ఎగ్జాస్ట్ ఫ్యాన్‌ల నుంచి వెల్లుపడే విషవాయువులు నేరుగా స్టేడియంలోకి రావడంతో క్రీడాకారులు వాటిని పిలుచుకొని అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ విషయంపై జిల్లా ఉన్న తాధికారులు స్పందించి కబ్జాకు గురైన స్థలంతోపాటు క్రీడాకారులకు ఇబ్బందికరంగా నిర్వహిస్తున్న ఫంక్షన్ హాల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కబ్జాకు గురైన స్థలాలను స్వాధీన పరుచుకోవాల్సిన రాజకీయ నాయకుల కూడా వారికే వత్తాసు పలుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఈ విషయంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘ నాయకులు శంకర్, ప్రభాకర్, సుభాన్, ఇక్బాల్ బాషా, వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, నాగన్న తదితరులు ఉన్నారు.

హమీలను అమలు చేయండి

గద్వాల అర్బన్, జనవరి 1 : సివిల్ సప్లై హమాలీ కార్మికులకు ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని స్టాక్ పాయింట్ వద్ద సివిల్ సప్లై హమాలీ కార్మికులు నిరవదిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పౌరసరఫరా సంస్థలో పనిచేస్తున్న సివిల్ సప్లై హమాలీ కార్మికుల ఎగుమతి, దిగుమతి రేట్ల ఒప్పందం 2023 డిసెంబర్‌తో ముగిసిందని, నూతన రేట్లకు పెంపుపై కార్మిక సంఘాల సమక్షంలో అధికారులు చర్చలు జరిపి ఎగుమతి, దిగుమతి నూతన రేట్లను రూ.26 నుంచి రూ.29కి పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సభ్యులు నర్సింహ, నరేశ్, చిన్నహనుమన్న, నల్లన్న, ఆంజనేయులు, నాగన్న, నందకిశోర్, సహదేవుడు, సాయమ్మ, నవీన్, గోవిందు తదితరులు ఉన్నారు.

మారోజు వీరన్నకు ఘన నివాళి

వనపర్తి టౌన్, జనవరి 1 : వర్గ, కుల నిర్మూలన పోరాట సిద్ధాంతకర్త, తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరి లూదిన నాయకులు మారోజు వీరన్న జయంతిని బుధవారం మహానీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజా రాంప్రకాశ్ మాట్లాడుతూ దేశంలో ఉన్న దళిత బహుజన వర్గాలకి స్ఫూర్తిదాయకమైన వ్యక్తి, కుల సంఘాలు ఏర్పాటు చేసి అస్తిత్వ పోరాటాలకు ఆజ్యం పోసిన మహానీయుడు మారోజు వీరన్న అని అన్నారు. కులవృత్తుల వారు దళిత, ఆదివాసీలను సైతం పోరాబాట పట్టించాడని, దళిత బహుజన మహాసభ, తెలంగాణ మహాసభ, మహాజన ఫ్రంట్ ,బీడీఎస్ఎఫ్ స్థాపించి బహుజనుల రాజ్యాధికార సాధనకు కృషి చేశారన్నారు. ఆయనను ప్రతి ఒక్కరూ ఆదర్శకంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మహానీయుల స్ఫూర్తి వేదిక నాయకులు బూరోజు గిరిరా జాచారి, గంధం నాగరాజు, బాలస్వామినాయుడు, బాలేమియా, పర మేశ్వరాచారి, మాధవాచారి, సత్యంచారి, రమేశాచారి, వెంకటేశ్, విజయ్‌కుమార్, రంగ స్వామి, కురు మూర్తి, కృష్ణయ్య పాల్గొన్నారు.

వనపర్తిలో మారోజు వీరన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మాజీమంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నేతలు

మాజీ మంత్రికి నేతల శుభాకాంక్షలు

పెద్దమందడి, జనవరి 1: నూతన సంవత్సరం 2025 పురస్కరించుకొని బుధవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి స్వగృహంలో మండల నాయకులు మాజీ మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కూడా నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రిని కలిసిన వారిలో బీఆర్ఎస్ మండల నాయకులు సేనాపతి, పురుషోత్తంరెడ్డి, పెల్ల రాములు, కురుమూర్తి, జంగం రమేశ్, మొగిలి, వెంకటన్న, కృష్ణారెడ్డి ఆటో రాజు తదితరులు ఉన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులకు పరామర్శ

వనపర్తి టౌన్, జనవరి 1 : జిల్లా కేంద్రంలోని 18వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త గొర్ల బాలయ్య మాతృమూర్తి బుధవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిమృతురాలి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఆయన తోపాటు బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పలుస రమేశ్‌గౌడ్, నాయకులు బాపీరు, వాకిటి శ్రీధర్, గంధం పరంజ్యోతి, బండారు కృష్ణ, డానియేలు, ప్రేమ్‌కుమార్, మునికుమార్, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

నిత్యాన్నదాన సత్రానికి రూ.లక్ష విరాళం

నిత్యాన్నదానానికి రూ.లక్ష చెక్కుల అందజేస్తున్న భక్తులు

అలంపూర్, జనవరి 1 : జోగులాంబ బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న గండ్రకోట కుమార స్వామి నిత్యాన్నదాన సత్రానికి హైదరాబాద్‌కు చెందిన బాలాజీ ప్రవీణ్ సింగ్– శ్వేత తేజ్ దంపతులు రూ.లక్ష చెక్కులను ఆలయ ఈవో పురేందర్‌కు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో దాతలకు ప్రసాదం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

మారిన రైళ్ల వేళలు

ఆత్మకూరు, జనవరి 1 : ఆత్మకూరు సమీపంలోని శ్రీరాంనగర్ రైల్వేస్టేషన్ రైళ్ల వేళలు మారినట్లు స్టేషన్‌మాస్టర్ యుక్తేశ్వర్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నుంచి రాయిచూర్, తిరుపతి, గుంటూరు వెళ్లే మూడు రైళ్ల సమయ వేళలు మారినట్లు పేర్కొన్నారు. రైలు నెంబర్ 17693 కాచిగూడ నుంచి రాయిచూర్ వెళ్లే రైలు శ్రీరాంనగర్ రైల్వేస్టేషన్‌లో ఉదయం 9 గంటలకు రానున్నట్లు, రైలు నెంబర్ 12770 సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే సెవెన్ హిల్స్ ఎక్స్‌ప్రెస్ రాత్రి 8 గంటలకు రానున్నట్లు అదేవిధంగా రైలు నెంబర్ 17252 కాచిగూడ నుంచి గుంటూర్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు రాత్రి 11:55 గంటలకు రానున్నట్లు చెప్పారు. మారిన సమయ వేళలు జనవరి 1 నుంచి అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. ప్రయాణీకులు మారిన సమయ వేళలను గుర్తించి రైల్వే సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

డీసీసీబీల్లో రూ.50 కోట్ల రుణాలు

మాట్లాడుతున్న డీసీసీబీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి

అలంపూర్, జనవరి 1 : రైతులకు సకాలంలో రుణాలు అందించి మొదటి వరుసలో నిలిచిన అలంపూర్ సహకార సంఘాన్ని డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి అభినందించారు. బుధవారం పట్టణంలోని డీసీసీబీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత వార్షిక సంవత్సరానికి గానూ అలంపూర్ డీసీసీబీలో అత్యధిక శాతం రూ.50 కోట్ల రుణలావాదేవీలు జరిపినందుకు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ రంగారెడ్డి, డీసీసీ బ్యాంకు సీఈవో పురుషోత్తంరావు, అలంపూరు పీఏసీఎస్ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, కలుగోట్ల పీఎసీఎస్ అధ్యక్షుడు గజేందర్ రెడ్డి క్యాతూరు పీఏసీఎస్ అధ్యక్షుడు రాఘవ రెడ్డి, సీఈవో కేశవ రెడ్డిడైరెక్టర్లు పాల్గొన్నారు.

వాణిజ్య బ్యాంకులకు దీటుగా డీసీసీబీ

గద్వాల అర్బన్, జనవరి 1 : సహకార బ్యాంకు అంటే కేవలం రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు ఇచ్చే సంస్థలుగా ఉండేవని, ప్రస్తుతం బ్యాంకు అన్ని వర్గాల సహకారంతో వాణిజ్య బ్యాంకులకు దీటుగా అభివృద్ధి చెందిందని మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. డీసీసీబీ గద్వాల బ్రాంచ్ రూ.100 కోట్ల పైబడి వ్యాపారాన్ని అధిగమించడంతో బుధవారం జిల్లా కేంద్రంలోని బ్యాంకు ఆవరణలో అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్లు, బ్యాంకు అదనపు మేనేజర్లు రమేశ్, భూపాల్‌రెడ్డి, బ్యాంకు మేనేజర్లు ఆంజనేయులు, సావిత్రి ఉన్నారు

దరఖాస్తుల ఆహ్వానం

గట్టు, జనవరి 1 : గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు దర ఖాస్తు చేసు కోవాలని సాంఘిక సంక్షేమ గురుకులాల జిల్లా సమన్వయకర్త రామాంజనేయుడు బుధవారం ప్రకటనలో తెలిపారు. దర ఖాస్తు చేసు కోవడానికి ఫిబ్రవరి 1వ తేదీ ఆఖరన్నారు. అర్హత పరీక్ష ఫిబ్రవరి 23వ తేదీన నిర్వహిస్తారని ఆయన స్పష్టం చేశారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు

వడ్డేపల్లి, జనవరి 1 : శాంతినగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్సై సంతోష్ ఆధ్వర్యంలో గస్తీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు. న్యూఇయర్ వేడుకలకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో అవాంఛనీయ ఘటనలు చోటు చేసు కోలేదన్నారు.